క్లుప్తంగా

ఉల్లాసంగా సమ్మర్ క్యాంప్



పరుగు పందెంలో పాల్గొన్న చిన్నారులు

యర్రగొండపాలెం: ఎండల తీవ్రతకు పిల్లలు గురి కాకుండా ఉండేందుకు గ్రంథాలయాల్లో సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్యాంపులలో చిన్నారు ఆనందంగా గడుపుతున్నారని స్థానిక గ్రంథపాలకురాలు కె.ఝాన్సీ గురువారం తెలిపారు. కథలు రాయండ, న్యూస్ పేపర్లు చదవడం, పుస్తకాలు పరిశీలించడంతో పాటు డ్రాయింగ్ వేయడం, ఆటల పోటీల్లో పాల్గొనడం వంటివి చేస్తున్నారని తెలిపారు.

సంస్కృతికి ప్రతిరూపాలు కథలు

మార్కాపురం టౌన్: చరిత్ర, సాంస్కృతికి ప్రతిరూపాలు కథలని గ్రంథ పాలకులు జీవీ శివారెడ్డి, సంఘ సేవకులరాలు కొల్లి విజయలక్ష్మి అన్నారు. గత 20 రోజులుగా శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా భారత, రామాయణ కథల్లోని ప్రధాన ఘట్టాలను వివరించారు.

బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థిని



బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థిని తేజశ్రీ

గిద్దలూరు రూరల్: స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని తేజశ్రీ బ్లాక్ బెల్ట్ సాధించింది. కరాటే పోటీలల్లో పాల్గొనేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతుండటంతో పలువురు ఆర్థిక సహకారం అందించారు.

ఎడ్ల పోటీలు ప్రారంభం

మార్కాపురం: మండలంలోని చింతగుంట్ల పంచాయతీ అయ్యావారిపల్లి గ్రామంలో వీరబ్రహ్మేంద్ర స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీలను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి గురువారం ప్రారంభించారు. మార్కాపురం మున్సిపల్ కౌన్సిలర్ కొత్త కృష్ణ, గ్రామ బుదాల సతీష్ పాల్గొన్నారు. ప్రకాశం, గుంటూరు, కపడ జిల్లాలకు చెందిన ఎడ్ల జతలు పాల్గొన్నాయి.

మలేరియా నిర్మూలన సాధ్యం

గిద్దలూరు రూరల్: మలేరియా నిర్మూలన కోసం అంతా అడుగులు వేయాలని సంజీవరాయుడుపేట పి.హెచ్.సి వైద్యాధికారి సుమయా అన్నారు. మలేరియా మాసోత్సవంలో భాగంగా సంజీవరాయుడుపేటలోని పి.హెచ్.సిలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతు చలి జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, ఛాతీ నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందాలన్నారు. మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ రంగనాయకులు, ఎంపీహెచ్ఎస్ మల్లికార్జునరెడ్డి, నాగవేణి, హెల్త్ అసిస్టెంట్లు గిరిధర్ యాదవ్, వెంకటేశ్వర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ.. ఇద్దరికి గాయాలు



గాయపడిన రియాజ్



గాయపడిన రోషన్

మార్కాపురం: బైకులు ఢీకొని ఇద్దరు వ్యక్తులకు గాయాలైన సంఘటన గురువారం పట్టణ శివారులోని వై. జంక్షన్‌వద్ద జరిగింది. సయ్యద్ రియాజ్, యస్‌కే రోషన్ ద్విచక్ర వాహనంపై రాయవరం నుంచి మార్కాపురం పట్టణానికి వస్తున్నారు. వై. జంక్షన్ వద్దకు రాగానే కొనకనమిట్ల మండలం కాట్రగుంట గ్రామానికి చెందిన జి. నతానీయల్ టూవీలర్‌పై రాయవరం వైపు వెళుతుండగా ఢీకొన్నారు. క్షతగాత్రులను వైద్యశాలకు తరలించారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

త్రిపురాంతకం: పగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ రానున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎస్. పోలిరెడ్డి తెలిపారు. త్రిపురాంతకం సచివాలయం -2 పరిధిలోని దగ్గులవారివీధిలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తామన్నారు. పార్టీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, గృహసారథులు హాజరు కావాలని కోరారు.

గిద్దలూరు సీఐగా దేవప్రభాకర్

గిద్దలూరు రూరల్: సీఐగా దేవప్రభాకర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఫిరోజ్ నెల్లూరు జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఒంగోలు క్రైమ్ బ్రాంచి నుంచి బదిలీపై దేవప్రభాకర్ గిద్దలూరు వచ్చారు.

వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శం



వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి



రూ. 7 లక్షల ప్రొసీడింగ్ కాపీలను అందజేస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

పొదిలి రూరల్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కుల, మత వర్గ, పార్టీల భేదం లేకుండా అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడంలో వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శమని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం పొదిలి మండల పరిషత్ కార్యాలయంలో పొదిలి నగర పంచాయతీలోని 1,2,3,4,5,6 సచివాలయాల పరిధిలోని వార్డు వలంటీర్ల పురస్కారాల ప్రదానోత్సవ సత్కార సభలో మాట్లాడారు. 5 మంది సేవా రత్న, 140 మందికి సేవా మిత్రతో సత్కరించారు. కమిషనర్ డానియల్ జోసఫ్, ఎంపీడీఓ పి. శ్రీకృష్ణ, ఈవోఆర్డీ రాజశేఖర్, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, నూర్జహాన్‌బేగం, జి. శ్రీనివాసులు, గొలమారి చెన్నారెడ్డి, కొత్తపులి బ్రహ్మారెడ్డి, జకీర్ ఉన్నారు.

రైతు కుటుంబానికి సాయం

పొదిలి రూరల్: ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. ఈగలపాడు గ్రామానికి చెందిన రైతు మేడం యలమందారెడ్డి గత ఏడాది డిసెంబరు 21న అప్పులు బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రూ. 7 లక్షల ప్రొసీడింగ్ కాపీలను మృతుడు భార్య ధనలక్ష్మికి అందజేవారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలు రోడ్డున పడకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వారి కుటుంబాలకు అండగా ఉంటారన్నారు. ఎంపీడీవో శ్రీకృష్ణ, వ్యవసాయాధికారి ఎస్.కె జైన్‌లాబ్దిన్ ఉన్నారు.

పేదల సొంతింటి కల సాకారం



దొనకొండలో వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి, ప్రజా ప్రతినిధులు

దొనకొండ (దర్శి టౌన్): వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పేద వాడి సొం ఇంటి కల నేరవేర్చటానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేశారని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ పేర్కొన్నారు. దొనకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం గృహ నిర్మాణ శాఖ పురోభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ప్రతి పేదవాడికి స్థలం, నివాసం మంజూరు చేసి గృహం నిర్మించేందుకు బిల్లులు అందిస్తున్నట్లు చెప్పారు.

వలంటీర్ల సేవలు ప్రశంసనీయం

వలంటీర్ల సేవలు ప్రశంశనీయమని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశపు మందిరంలో గురువారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. సేవా వజ్ర ఇరువురికి, సేవ రత్నా ఐదుగురికి, సేవా మిత్ర 185 మందికి అవార్డులను అందించారు. ఎంపీపీ బొరిగర్ల ఉషా మురళి, పార్టీ మాజీ అధ్యక్షుడు కందుల నారపరెడ్డి, జెడ్పీటీసీ సుధాకర్, జిల్లా యూత్ అధ్యక్షుడు గొంగడి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యుటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, వైస్ ఎంపీపీలు మిట్టా కోటి రెడ్డి, వడ్లమూడి వెంకటేశ్వర్లు, సర్పంచుల సంఘ అధ్యక్షుడు నాగయ్య, సర్పంచ్ గ్రేస్ రత్నకుమారి, ఎంపీటీసీలు, ఎంపీడీఓ వసంతరావు నాయక్, తహసీల్దార్ వెంకటేశ్వర రావు, హౌసింగ్ డీఈ నీరీక్షణ రావు, ఏఈ హనుమంతరావు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ధ్యేయం



బేస్తవారిపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న అటవీ శాఖ అధికారులు

బేస్తవారిపేట: ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశహాలులో అటవీశాఖ ఆధ్వర్యంలో పర్యావరణహిత జీవనశైలిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతిలోని సహజ వనరులను కాపాడుకోవడంతో భావితరాలు ఆరోగ్యకరమైన జీవనం పొందుతారన్నారు. శక్తి వనరులను పొదుపుగా వాడాలని, నీటిని పొదుపుగా వాడాలని, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గించాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కె. రామిరెడ్డి, ఎంపీడీఓ చెన్నకేశవరెడ్డి, బుద్దుల ప్రేమానంద్, డీటీ జితేంద్రకుమార్, డిప్యూటీ రేంజర్ కె. ఆనందరావు, బీట్ ఆఫీసర్ డొ. మాలాలి పాల్గొన్నారు.

60 మందికి నేత్ర శస్త్ర చికిత్స



రోగులను తరలించేందుకు బస్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ జాస్మిన్

ముండ్లమూరు: వైఎస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా 60 మందికి శస్త్ర చికిత్సలు చేస్తున్నట్లు వైద్యాధికారి జాస్మిన్ తెలిపారు. ముండ్లమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శంకర నేత్రాలయం, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో 60 మందికి శస్త్ర చికిత్సలు అవసరమైనట్లు గుర్తించారు. పెదకాకాని శంకర నేత్రాలయానికి తరలించినట్లు ఆమె తెలిపారు. రోటరీ ప్రతినిధులు సందిరెడ్డి శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, తమ్మన శ్రీనివాసరావు, ఆప్తామాలజిస్ట్ ఉమాదేవి పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ సేతు మాధవన్

మార్కాపురం: గర్భస్థ శిశు లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే హాస్పిటల్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని సేతు మాధవన్ హెచ్చరించారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై డివిజన్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పుట్టబోయే బిడ్డ పాప అయిన, బాబు అయిన సమానంగా స్వాగతించాలన్నారు. సీఐయం భీమా నాయక్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ చేయాలని డాక్టర్లను కోరితే జరిమానంతో పాటు జైలు శిక్ష కూడా విధిస్తారన్నారు. భ్రూణ హత్యలు చేయడం వల్ల ఇప్పటికే ప్రతి వెయ్యి మంది పురుషులకు కేవలం 943 మంది మాత్రమే మహిళలున్నారని డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కె. రాహుల్ అన్నారు. వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, ఎన్‌జీఓ ప్రతినిధి లక్ష్మయ్య, ఆర్. నాగేంద్రరెడ్డి, డి. శ్రీకాంత్ పాల్గొన్నారు.

వైద్యశాలకు వెళ్లి పింఛన్ అందజేత



గుంటూరులో పింఛన్ అందిస్తున్న వలంటీర్



మార్కాపురం : పింఛన్ అందిస్తున్న వలంటీర్

పుల్లలచెరువు: మండలంలోని శతకోడు వలంటీర్ జయరావు గుంటూరులోని వైద్యశాలకు వెళ్లి గురువారం పింఛన్ అందించారు. శతకోడుకు చెందిన బండెల శారమ్మ గత కొంత కాలంగా గుంటూరులోని వైద్యశాలలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న వలంటీర్ జయరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ కోటిరెడ్డి సహకారంతో గుంటూరు వెళ్లి పింఛన్ అందించారు.

మార్కాపురం టౌన్: పట్టణంలోని 16వ సచివాలయం పరిధిలో కె. రాజ్యలక్ష్మి అనారోగ్యం కారణంగా గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతోంది. దీంతో గురువారం వలంటీర్ షేక్ ఖలీల్ అక్కడకు వెళ్లి పింఛన్ అందించారు. ఆమె సంతోషం వ్యక్తం చేసింది.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ



ధ్వజ స్తంభ ప్రతిష్ఠలో పాల్గొన్న భక్తులు

తర్లుపాడు: మండలంలోని రాగసముద్రం ఎస్సీ కాలనీలో టీటీడీ, శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక సహాయంతో నిర్మించిన శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు స్వామివారి విగ్రహ ప్రతిష్ఠను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా దళిత, గిరిజన, మత్స్యకార పల్లెల్లో ఫౌండేషన్ ద్వారా 822 దేవాలయాలు పూర్తి చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరు విష్ణువు తెలిపారు. సర్పంచ్ తాడిరమణారెడ్డి, వైస్ సర్పంచ్ శాంతారావు, వైఎస్సార్ సీపీ నాయకులు మహేష్‌రెడ్డి పూజలు నిర్వహించారు. ఫౌండేషన్ మహిళ కన్వీనర్ పద్మావతి, సహ కన్వీనర్ తిరుపతిరెడ్డి, ధర్మప్రచారకులు రమణయ్య, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యం జగనన్నతో సాధ్యం

- మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి
- సల్లూరులో గడప గడపకు మన ప్రభుత్వం



సల్లూరులో బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి

పొదిలి రూరల్: సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు పెద్ద పీట వేసి దేశానికే ఆదర్శంగా నిలిచిన ముఖ్యమంత్రి.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి కొనియాడారు. గురువారం పొదిలి మండలం ఏలూరు సచివాలయం పరిధిలోని టి-సల్లూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గడప గడపకు మన కార్యక్రమానికి వచ్చిన , అధికారులకు, ప్రజా ప్రతినిధులకు స్థానిక నాయకులు జిల్లా సేవదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, పొదిలి ఏఎంసీ మాజీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు గుజ్జుల గిరిబాబురెడ్డి, సర్పంచ్ సింగయ్య గజమాలతో స్వాగతం పలికారు. మహిళలు నుదుటిపై తిలకం దిద్ది హారతులు పట్టారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ఇంటింటికీ వెళ్ళి సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కో కుటుంబానికి ఏ మేర లబ్ధి చేకూరిందో ఆధారాలతో నిరూపించి బుక్‌లెట్ అందజేశారు. స్థానిక సమస్యలుపై ఆరాతీశారు. సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయా, అర్హులై ఉండి పథకాలు అందనివారు ఎవరైనా ఉన్నారా, అంటూ ప్రతి ఒక్కరినీ అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలను 95 శాతం నేరవేర్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ ఇస్తున్నామని చెప్పారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా అవ్వా, తాతాలకు, అభాగ్యులకు వికలాంగులకు, ప్రతి నెలా 1వ తేదీన అందజేస్తున్నామన్నారు. ఎంపీడీఓ పి. శ్రీకృష్ణ, ఈఓఆర్డీ రాజశేఖర్, ఏఓ జైన్‌లాబ్దిన్, పీఆర్ఏఈ మస్తాన్ వలి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కసిరెడ్డి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షురాలు నూర్జహాన్ బేగం, మాజీ కన్వీనర్లు జి. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, గూడూరి వినోద్, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షుడు కొత్తపులి బ్రహ్మారెడ్డి, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు పులిగొర్ల శ్రీనివాసులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లాపురం నరసింహులు పాల్గొన్నారు.

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థికి సన్మానం



ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు

దొనకొండ (దర్శి టౌన్): స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బోయ వరుణ్ పదో తరగతిలో (560) మార్కులు సాధించటంతో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సన్మానించారు. ప్రభు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థి వరుణ్‌ను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి జీవితంలో మరింత ఉన్నత స్థాయికి రావాలని దీవించారు. దొనకొండ జిల్లా బీసీ వసతి గృహంలో ఉంటూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి బోయ అరుణ్ ఉత్తమ మార్కులు సాధించటం మిగిలిన విద్యార్థులకు ఆదర్శమన్నారు. ఎంపీపీ బొరిగర్ల ఉషా మురళి, పార్టీ మాజీ అధ్యక్షుడు కందుల నారపరెడ్డి, జెడ్పీటీసీ సుధాకర్, జిల్లా యూత్ అధ్యక్షుడు గొంగడి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, వైస్ ఎంపీపీలు మిట్టా కోటి రెడ్డి, వడ్లమూడి వెంకటేశ్వర్లు, ప్రభు చారిటబుల్ ట్రస్ చైర్మన్ ఆదిమూలపు ప్రభుదాస్, మల్లెల ఆనంద్ పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు

తాళ్లూరు: రైతు భరోసా కేంద్రాల ద్వారా నగదు చెల్లించి నాణ్యమైన విత్తనాలు పొందాలని వ్యవసాయాధికారి ప్రసాదరావు కోరారు. తాళ్లూరు, తాళ్లూరు-2 రైతు భరోసా కేంద్రాల్లో గురువారం సందర్శించి వ్యవసాయ సహాయకులకు, రైతులకు తగిన సూచనలు చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఎంపీ సీడ్స్, వ్యవసాయశాఖ ద్వారా విత్తనాలు అందించేందుకు ఏర్పాట్లు చేసిందని చెప్పారు. మొక్కజొన్న, మిరప, పొద్దు తిరుగుడు, పత్తి, సజ్జ , సోయా చిక్కుడు, అలసంద, వరి, ఉల్లి పలు రకాల విత్తనాలు వివిధ రకాల కంపెనీలకు చెందిన వివిధ పరిమాణంలో కలిగిన ప్యాకింగ్‌లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. విత్తనాలు కావాల్సిన రైతులు స్థానిక వ్యవసాయ గ్రామ సహాయకులను సంప్రదించి కియోస్క ద్వారా ఎంపిక చేసుకుని నగదు చెల్లించి రసీదు పొందినట్లయితే విత్తనం రైతులకు నాలుగు రోజుల్లో అందుతాయని వివరించారు. రైతులు ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దర్శి స్టేషన్‌లో ఎస్పీ వార్షిక తనిఖీ



మొక్కలు నాటుతున్న ఎస్పీ మలికా గర్గ్

దర్శి: పోలీసులు ఎప్పటికప్పుడు నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఎస్పీ మలికా గర్గ్ సూచించారు. గురువారం ఎస్పీ దర్శి పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించారు. దొంగతనాల కేసుల్లో ప్రాపర్టీ రికవరీలు పెరగాలన్నారు. ఆత్మహత్యలకు పాల్పడబోతున్న వారిని కాపాడిన మహిళా పోలీసులు సరస్వతి, మాధవిలను, బాల్యవివాహాలు సేకరించి అధికారులకు తెలియజేసేలా కృషి చేసిన శ్రావణిలను అభినందించారు. రికార్డులు చక్కగా నిర్వర్తించారని శ్రీనివాసరావు, రవిశంకర్‌లను ప్రశంస పత్రాలతో అభినందించారు. స్టేషన్ ఆవరణలో చలివేంద్రం, షెటిల్ కోర్టులను ప్రారంభించిన అనంతరం మొక్కలు నాటారు. ట్రైనీ ఐపీఎస్ అంకిత సురానా, దర్శి డీఎస్పీ అశోక్‌వర్ధన్‌రెడ్డి, డీఎస్పీ బి. మరియదాసు, సీఐ రామకోటయ్య, ఎస్సైలు రామకృష్ణ, అజయ్, ప్రేమ్‌కుమార్, సంపత్‌కుమార్, దేవత కుమార్, ఎస్పీ సీసీ నారాయణలు పాల్గొన్నారు.

ఘనంగా ఏపీజీబీ ఆవిర్భావ దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న మేనేజర్, సిబ్బంది

తర్లుపాడు: స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆవిర్భావ దినోత్సవం గురువారం బ్యాంక్‌లో ఖాతాదారుల సమక్షంలో మేనేజర్ రామకృష్ణరావు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఖాతదారులకు మెరుగైన సేవే లక్ష్యంగా పనిచేస్తున్నామని, సీనియర్ సిటిజన్లకు డిపాజిట్‌లపై మిగతా బ్యాంకులకన్నా.. ఎక్కువ వడ్డీ ఇస్తున్నామని చెప్పారు. పంట రుణాలు, పాడి గేదెలు, ట్రాక్టర్ కొనుగోలు తదితర రుణాలు తక్కువ వడ్డికే ఇస్తునట్లు చెప్పారు. ఆన్‌లైన్ లోనే ఖాతాలను ప్రారంభించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. మండలంలోని ప్రజలు బ్యాంక్ సేవలను వినియోగించుకొని, బ్యాంక్ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అసిస్టెంట్ మేనేజర్ అనుషా, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈదురు గాలుల బీభత్సం



ఉల్లగల్లు వద్ద రోడ్డుపై అడ్డంగా విరిగి పడిన చెట్లు

ముండ్లమూరు: మండలంలో గురువారం సాయంత్రం వీచిన ఈదురు గాలుల ధాటికి రోడ్డుపై పెద్ద పెద్ద చెట్లు విరిగి రోడ్డుపై పడ్డాయి. దర్శి - అద్దంకి ప్రధాన రహదారిలో పెద ఉల్లగల్లు - పసుపుగల్లు మధ్య రోడ్డుపై చెట్లు విరిగి పడడంతో కొంత సేపు వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అదే సమయంలో కొంతసేపు వర్షం పడటంతో ట్రాఫిక్ జామ్ అయింది. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ ఎల్. సంపత్‌కుమార్ అక్కడికి చేరుకొని జేసీబీ సహాయంతో రోడ్డుపై అడ్డంగా పడి ఉన్న చెట్లను తొలగించారు. అనంతరం వాహన రాకపోకలు కొనసాగాయి.

గడపగడపలో సమస్యలు పరిష్కరిస్తాం



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

దర్శి: గడపగడపలో సమస్యలన్నీ పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సూచించారు. పట్టణంలోని 8వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం జరిగింది. అధికారులతో మాట్లాడి సమస్యలు అక్కడి కక్కడే పరిష్కారం చేశారు. కొత్త ఆలోచనలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నట్లు తెలిపారు. మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కేవీరెడ్డి, కౌన్సిలర్లు వీసీరెడ్డి,మేడం మోహన్‌రెడ్డి, మోహన్‌బాబు, నాయకులు మారం శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్, రఘునాథరెడ్డి, నాగేశ్వర రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, జయసింహారావు, కోటిరెడ్డి, రెహమాన్, రంగస్వామిరెడ్డి పాల్గొన్నారు.

విగ్రహాల గ్రిల్ ఏర్పాటుకు విరాళం



ప్రధానోపాధ్యాయుడుకి విరాళం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

త్రిపురాంతకం: జెడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఉన్న మహనీయుల విగ్రహాలకు అవసరమైన గ్రిల్ ఏర్పాటు చేసేందుకు ముప్పై వేల రూపాయల విరాళం అందజేశారు. త్రిపురాంతకం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 2001-2002 పదో తరగతి పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఉన్న విగ్రహాల రక్షణ కవచంగా ఇనుప గ్రిల్ ఏర్పాటు చేసే నిమిత్తం ప్రధానోపాధ్యాయుడు టి. రాజశేఖరరెడ్డికి ముప్పైవేల రూపాయల నగదును అందజేసినట్లు పూర్వ విద్యార్థులు సుబ్బారెడ్డి, హనుమంతరావు, సుబ్బారావు, రమేష్ తెలిపారు.

నేడు మౌలాలి స్వామి ఉరుసు మహోత్సవం

రాచర్ల: మండలంలోని గుడిమెట్టలో హజరత్ మౌలాలి స్వామి ఉరుసు మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మౌలాలి స్వామి దర్గా ధర్మకర్త మధిరె వెంకట రామిరెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి 2.30 గంటలకు హజరత్ మౌలాలిస్వామి తరుపున జెండాలు, దట్టీలు, బాసికాలు, మహా నైవేద్యం సమర్పించి, రాత్రి 3 గంటలకు మేళతాళాలతో మౌలాలిస్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మౌలాలిస్వామి ఉరుసు మహోత్సవానికి వచ్చే భక్తులకు గుడిమెట్ట గ్రామానికి చెందిన మాజీ సైనికుడు షేక్ అబ్దుల్ గఫూర్ అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.